# చదువు

గ్రామ, వార్డు సచివాలయ పరీక్షల ప్రత్యేకం





నగర, పట్టణ ప్రాంతాల్లో ప్రజలను పాలనలో భాగస్వాములు చేసే లక్ష్యంతో 74వ రాజ్యాంగ సవరణ చట్టం చేశారు. ఇందులో ఏముంది? వార్డు, మున్సిపాలిటీ, నగర పంచాయతీ తదితర పదాలను ఏవిధంగా నిర్వచించారు? ఎన్నికల విధానం, అధ్యక్షుల ఎన్నిక, రిజర్వేషన్లు, పదవీ కాలాలు, అభ్యర్థుల అర్హతలు-అనర్హతల గురించి పోటీ పరీక్షార్థులు తగిన అవగాహన ఏర్పరచుకోవాలి.

ఇండియన్ పాలిటీ



# తమకు తామే పాలకులు..!

## ● 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992)

పట్టణ ప్రాంతంలో నివసించే ప్రజలు తాము ఎన్నుకున్న ప్రతినిధుల ద్వారా తమను తాము పరిపాలించుకునే వ్యవస్థనే పట్టణ స్థానిక ప్రభుత్వాలు అంటారు. పి.వి.నరసింహారావు ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ద్వారా పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రతను కల్పించింది. ఇది 1993 జూన్ 1 నుంచి అమల్లోకి వచ్చింది.

### రాజ్యాంగంలో మార్పులు

74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా రాజ్యాంగానికి ప్రధానంగా రెండు మార్పులు చేశారు. 1) రాజ్యాంగానికి 9(A) అనే నూతన భాగాన్ని చేర్చి దానిలో ఆర్టికల్ 243(P) నుంచి 243(ZG) వరకు ఉన్న మొత్తం 18 రకాల ఆర్టికల్స్‌లో పట్టణ ప్రభుత్వాల విధివిధానాలను నిర్దేశించారు. 2) రాజ్యాంగానికి 12వ షెడ్యూల్‌ను చేర్చి దానిలో పట్టణ ప్రభుత్వాలకు బదిలీ చేయాల్సిన 18 రకాల అధికారాలు, విధులను పేర్కొన్నారు.

**ఆర్టికల్ 243(P) – పట్టణ ప్రభుత్వాల నిర్వచనాలు**

**జిల్లా:** ఒక రాష్ట్రంలోని జిల్లా అని అర్థం.

**మెట్రోపాలిటన్ ప్రాంతం:** 10 లక్షలపైన జనాభా ఉన్న నగరం.

**మున్సిపాలిటీ:** ఆర్టికల్ 243(Q) ప్రకారం ఏర్పాటైన పట్టణ స్థానిక సంస్థ.

**మున్సిపల్ ఏరియా:** గవర్నర్ నోటిపై చేసిన మున్సిపాలిటీలోని ప్రాదేశిక ప్రాంతం.

**వార్డు కమిటీ:** ఆర్టికల్ 243(S) ప్రకారం ఏర్పాటైన వార్డు కమిటీ.

**జనాభా:** చివరిసారిగా జనాభా లెక్కల సేకరణ జరిగి నోటిపై అయిన సందర్భంలో నిర్ధారించిన జనాభా.



**నగర పంచాయతీ:** గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతంగా వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతాన్ని నగర పంచాయతీగా గుర్తిస్తారు. దీని జనాభా 20,000 నుంచి 40,000 వరకు ఉంటుంది.

**మున్సిపల్ కౌన్సిల్:** 40,000 నుంచి 3,00,000 వరకు జనాభా ఉన్న పట్టణాలను మున్సిపల్ కౌన్సిల్‌గా ఏర్పాటు చేస్తారు.

**మున్సిపల్ కార్పొరేషన్:** 3 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలను మున్సిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తారు.

**మెట్రో పాలిటన్ మహానగరం:** 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాన్ని మెట్రో పాలిటన్ మహానగరంగా ఏర్పాటుచేస్తారు.

**ఆర్టికల్ 243(R) – సభ్యులు, అధ్యక్షుల ఎన్నిక విధానం**

నగర పంచాయతీలోని వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సిల్‌లోని వార్డు సభ్యులైన కౌన్సిలర్లు, మున్సిపల్ కార్పొరేషన్, మెట్రో పాలిటన్ మహా నగరాల్లోని డివిజన్ సభ్యులైన కార్పొరేటర్లను ఓటర్లు ప్రత్యక్షంగా రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకుంటారు. మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్, మున్సిపల్ కార్పొరేషన్, మెట్రో పాలిటన్ మహానగర మేయర్ల ఎన్నిక పరోక్షంగా ఉంటుంది. నగర పంచాయతీ అధ్యక్షుడి ఎన్నికను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిర్వహించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో నగర పంచాయతీ అధ్యక్షుడి ఎన్నిక పరోక్ష పద్ధతిలో జరుగుతుంది. లోక్‌సభ, శాసనసభ సభ్యులు తాము ప్రాతినిధ్యం వహించే నియోజక వర్గాల పరిధిలోని పట్టణ, నగర పాలక సంస్థల్లో ఎక్స్‌అఫీషియో సభ్యులుగా కొనసాగుతారు. పట్టణ, నగర పాలక సంస్థల్లో ఓటరుగా నమోదైన రాజ్యసభ, శాసనమండలి సభ్యులు ఆయా సంస్థల్లో ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఉంటారు.

**సుప్రీంకోర్టు తీర్పు**

వెనుకబడిన తరగతులకు రిజర్వ్ చేసిన స్థానాల్లో వారు మాత్రమే పోటీ చేయడానికి అర్హులని, ఒక వేళ వారిని అగ్రకుల స్త్రీలు వివాహం చేసుకుంటే వెనుకబడిన తరగతులకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేయడానికి వారు అనర్హులని సుప్రీంకోర్టు 2005లో పేర్కొంది.

ఎక్స్‌అఫీషియో సభ్యులకు పట్టణ, నగరపాలక సంస్థల్లో ఓటుహక్కు కల్పించే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయవచ్చు. 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీచేసిన ఆదేశం ప్రకారం ఎక్స్‌అఫీషియో సభ్యులకు పట్టణ, నగరపాలక సంస్థల్లో ఓటు హక్కు కల్పించారు.

**ఆర్టికల్ 243(S) – వార్డులు, వార్డు కమిటీల ఏర్పాటు**

పట్టణ, నగరపాలక సంస్థలను పరిపాలనా సౌలభ్యం కోసం కొన్ని వార్డులు లేదా డివిజన్లుగా విభజిస్తారు. 3 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న మున్సిపల్ సంస్థల్లో వార్డు/డివిజన్ కమిటీలను ఏర్పాటు చేసుకునే వీలుంటుంది. రెండు లేదా అంతకంటే ఎక్కువ వార్డులు కలిసి వార్డు కమిటీగా ఏర్పాటైనప్పుడు వాటిలోని సభ్యులు తమలో నుంచి ఒకరిని ఆ కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నుకుంటారు. ఈ కమిటీలు కార్పొరేటర్ల పరిపాలనకు సంబంధించిన అంశాలపై సూచనలు, సలహాలను అందిస్తారు. గుజరాత్‌లో ఏర్పాటుచేసిన బహుళసభ్య వార్డు కమిటీలను సుప్రీంకోర్టు సమర్థించింది.



బంగారు సత్యనారాయణ

**ఆర్టికల్ 243 (T) – రిజర్వేషన్లు**

పట్టణ, నగరపాలక సంస్థల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు వారి జనాభా ఆధారంగా రిజర్వేషన్లు కల్పించాలి. వారికి కేటాయించిన రిజర్వేషన్లలో 1/3వ వంతు స్థానాలను ఆ వర్గాల మహిళలకు కేటాయించాలి. మొత్తం రిజర్వేషన్లలో మహిళలకు 1/3వ వంతు కేటాయించాలి. వెనుకబడిన వర్గాలకు (ఓబీసీ) రిజర్వేషన్లు కల్పించే అంశంగా 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992)లో ఎలాంటి నిర్ణయం ప్రకటించకుండా ఆ అధికారాన్ని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల విచక్షణకే వదిలేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా మన దేశంలోని 14 రాష్ట్రాల్లో పట్టణ స్థానిక ప్రభుత్వాల ఎన్నికల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించారు. మైనార్టీ వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం లేకపోతే మున్సిపల్ కౌన్సిల్‌లో ఇద్దరిని, మున్సిపల్ కార్పొరేషన్‌లో ముగ్గురిని కోఆప్టెడ్ సభ్యులుగా నామినేట్ చేసుకునే వీలుంటుంది.

## మాదిరి ప్రశ్నలు

1. పి.వి. నరసింహారావు ప్రభుత్వం 74వ రాజ్యాంగ సవరణ చట్టం (1992) ద్వారా పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రతను కల్పిస్తూ రాజ్యాంగానికి చేర్చిన భాగం ఏది?
   1) 9వ భాగం 2) 9(A) భాగం
   3) 10వ భాగం 4) 10(A) భాగం
2. 74వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా పట్టణ ప్రభుత్వాలకు బదిలీ చేయాల్సిన ఎన్ని రకాల అధికారాలు, విధులను 11వ షెడ్యూల్‌లో పొందుపరిచారు?
   1) 18 2) 21 3) 29 4) 31
3. పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రతను కల్పించిన 74వ రాజ్యాంగ సవరణ చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?
   1) 1993 ఏప్రిల్ 24 2) 1993 మే 1
   3) 1993 జూన్ 1 4) 1994 ఆగస్టు 2
4. మెట్రో పాలిటన్ మహానగరంగా పరిగణించాలంటే జనాభా ఎంతకు మించి ఉండాలి?
   1) 10 లక్షలు 2) 8 లక్షలు
   3) 6 లక్షలు 4) 5 లక్షలు
5. 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం వివిధ పదవుల ఎన్నికకు సంబంధించి సరికానిది?
   1) నగర పంచాయతీ వార్డు సభ్యుడి ఎన్నిక ప్రత్యక్షం
   2) నగర పంచాయతీ అధ్యక్షుడి ఎన్నిక పరోక్షం
   3) మున్సిపాలిటీ కౌన్సిలర్ ఎన్నిక ప్రత్యక్షం
   4) మున్సిపాలిటీ ఛైర్మన్ ఎన్నిక పరోక్షం
6. పట్టణ, నగరపాలక సంస్థల్లోని ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కును కల్పిస్తూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎప్పుడు చట్టం చేసింది?
   1) 2007 2) 2008 3) 2009 4) 2010
7. పట్టణ, నగరపాలక సంస్థల్లో ఎంతకుపైగా జనాభా ఉంటే ఆర్టికల్ 243(S) ప్రకారం వార్డు/డివిజన్ కమిటీలను ఏర్పాటు చేసుకోవచ్చు?
   1) 50,000 2) లక్ష 3) 2 లక్షలు 4) 3 లక్షలు
8. ఏ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన బహుళసభ్య వార్డు కమిటీలను సుప్రీంకోర్టు సమర్థించింది?
   1) రాజస్థాన్ 2) గుజరాత్ 3) మహారాష్ట్ర 4) కర్ణాటక
9. ఆర్టికల్ 243(T) ప్రకారం పట్టణ, నగరపాలక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు నిర్దేశించిన రిజర్వేషన్లు?
   1) 1/2వ వంతు 2) 1/3వ వంతు
   3) 2/3వ వంతు 4) వారిజనాభా ప్రాతిపదికన
10. 74వ రాజ్యాంగ సవరణ చట్టం ప్రకారం పట్టణ, నగరపాలక సంస్థల ఎన్నికల్లో మహిళలకు కేటాయించాల్సిన స్థానాలు?
   1) 1/3వ వంతు 2) 1/2వ వంతు
   3) 2/3వ వంతు 4) వారి జనాభా ప్రాతిపదికన

**సమాధానాలు:**
1-2 2-1 3-3 4-1 5-2 6-3 7-4 8-2 9-4 10-1

(ఆర్టికల్ 243 (U) నుంచి ఆర్టికల్ 243 (ZG) వరకు వివరాలు, స్థాయీ సంఘాలు, మరిన్ని బిట్ల కోసం https://t.ly/YD175 లింక్‌లో లేదా www.eenadupratibha.net చూడవచ్చు.)

## నోటీస్ బోర్డు

### ప్రభుత్వ ఉద్యోగాలు

**జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్**

ముంబయిలోని జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా... ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టు:** అసిస్టెంట్ మేనేజర్ (స్కేల్ 1)
**ఖాళీలు:** 25
**అర్హత:** ఇంజినీరింగ్/ ఫైనాన్స్/ కామర్స్/ లా/ ఐటీ తదితరాల్లో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత.
**వయసు:** 21-30 సంవత్సరాల మధ్య ఉండాలి.
**ఎంపిక:** రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా.
**ఆన్‌లైన్ దరఖాస్తు:** ఆగస్టు 21 నుంచి సెప్టెంబరు 11 వరకు.
**వెబ్‌సైట్:** https://www.gicofindia.com/

**యంగ్ ప్రొఫెషనల్స్**

భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ... మినిస్ట్రీ, ఇతర మీడియా యూనిట్లలో కాంట్రాక్టు ప్రాతిపదికన యంగ్ ప్రొఫెషనల్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టు:** యంగ్ ప్రొఫెషనల్
**ఖాళీలు:** 35 **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ/ డిప్లొమా, అనుభవం. **వయసు:** 32 ఏళ్లు మించకూడదు.
**దరఖాస్తు:** ఈమెయిల్/ ఆఫ్‌లైన్ **చివరితేది:** సెప్టెంబరు 14
**వెబ్‌సైట్:** https://mib.gov.in/

**ప్రాజెక్టు స్టాఫ్**

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ డాక్) కాంట్రాక్టు ప్రాజెక్టు స్టాఫ్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**పోస్టులు–ఖాళీలు:** మేనేజర్-02, ఇంజినీర్-115, అసోసియేట్ (ఫ్రెషర్)-46. **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/ బీటెక్/ ఎంసీఏ, ఎంటెక్, అనుభవం. **ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది: సెప్టెంబరు 3 **వెబ్‌సైట్:** www.cdac.in

### ఫెలోషిప్స్

**నేషనల్ ఓవర్‌సీస్ ఫెలోషిప్స్**

న్యూదిల్లీలోని డాక్టర్ అంబేడ్కర్ ఇంటర్నేషనల్ సెంటర్... విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే ఎస్సీ విద్యార్థులకు ఫెలోషిప్స్ అందిస్తోంది. 2019-20 సంవత్సరానికిగానూ దరఖాస్తులు కోరుతోంది.
★ డాక్టర్ అంబేడ్కర్ పోస్ట్-డాక్టొరల్ నేషనల్ ఓవర్‌సీస్ ఫెలోషిప్స్
**ఉపకారవేతనాల సంఖ్య:** 100
**కాలవ్యవధి:** పీహెచ్‌డీ - నాలుగేళ్లు, మాస్టర్స్ డిగ్రీ - మూడేళ్లు.
**అర్హత:** సంబంధిత విభాగాల్లో బ్యాచిలర్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. **విభాగాలు:** ఇంజినీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, ప్యూర్ సైన్సెస్ అండ్ అప్లయిడ్ సైన్సెస్, అగ్రికల్చరల్ సైన్సెస్ అండ్ మెడిసిన్, ఇంటర్నేషనల్ కామర్స్, అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ జస్టిస్ తదితరాలు.
**వయసు:** 35 ఏళ్లు మించకూడదు.
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరితేది:** అక్టోబరు 10
**వెబ్‌సైట్:** www.nosmsje.gov.in

మరిన్ని నోటిఫికేషన్లు www.eenadupratibha.net లో

**● ఏ దేశమేగాలి.. ఏం చదవాలి?**
విదేశాల్లో చదువుకోడానికి ఏ దేశానికి వెళ్లాలి, ఏ దేశంలో ఎలాంటి పరిస్థితులు, సౌకర్యాలు ఉన్నాయి.. తదితర విశేషాల కోసం క్లిక్ చేయండి.. https://t.ly/qjGXN

**● ఇంటర్‌తో నావిక్ కొలువులు?**
ఇంటర్మీడియట్ అర్హతతో నావిక్ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. ఆ వివరాల కోసం క్లిక్ చేయండి... https://t.ly/rdyev

## జనరల్ స్టడీస్ ఎలా ప్రిపేరవ్వాలి?




గ్రామ, వార్డు సచివాలయాల పోస్టుల పరీక్షలాంటి పరీక్ష మొదటిసారి రాస్తున్నాను. జనరల్ స్టడీస్ ఏవిధంగా చదవాలి. రిఫరెన్స్ పుస్తకాలు తెలియజేయండి. - అగ్నూరు ధనయ్య



మొదటిసారి రాస్తున్నప్పటికీ ఎలాంటి ఆందోళన అవసరం లేదు. జనరల్ స్టడీస్ పరిధి చాలా ఎక్కువ. మీరు రాస్తున్న పరీక్ష సిలబస్ దగ్గరపెట్టుకొని దాని ప్రకారం అధ్యయనం చేయండి. సిలబస్‌కు అనుగుణంగా మొదట 6 నుంచి 10 తరగతుల వరకు ఉన్న తెలుగు అకాడమీ పుస్తకాలు చదవండి. దీని వల్ల మౌలికాంశాలపై పట్టు పెరుగుతుంది. తర్వాత ఇంటర్, డిగ్రీ పుస్తకాలను అంశాల ప్రకారం పరిశీలించాలి. అకాడమీ పోటీ పరీక్షల కోసం ప్రత్యేకంగా పుస్తకాలను ప్రచురించింది. వాటినీ రిఫర్ చేయవచ్చు. పంచాయతీ సెక్రటరీ, వీఆర్‌ఓ పోస్టులకు గతంలో జరిగిన పరీక్షల ప్రశ్నపత్రాలను పరిశీలించండి. ప్రశ్నల సరళి అర్థమవుతుంది. ఏయే అధ్యాయాల నుంచి ఎలాంటి ప్రశ్నలు వస్తాయో తెలుస్తుంది. సబ్జెక్టులు చదివేటప్పుడు ముఖ్యమైన పాయింట్లతో నోట్స్ రాసుకోండి. చాప్టర్ పూర్తయిన వెంటనే బిట్లు ప్రాక్టీస్ చేయండి. వీలైనన్ని ఎక్కువ రివిజన్లు చేయడం మంచిది.

e-mail: edc@eenadu.in

# Queen closer may be placed?

ఇంజినీరింగ్ అసిస్టెంట్లు

## Civil Engineering Model questions

1. A pre-stressed concrete pile is
   A) easy to handle B) lighter in weight
   C) suitable for heavy load D) all the above
2. The bearing capacity of a water logged soil, may be improved by
   A) grouting B) chemical action
   C) drainage D) compaction
3. Which of the following stone has maximum crushing strength ?
   A) granite B) chalk C) slate D) sand stone
4. Queen closer may be placed
   A) in header course B) in stretcher course
   C) in header course next to first brick
   D) in stretcher course next to first brick
5. The type of bond in which every course contains both headers and stretchers, is called
   A) English bond B) Flemish bond
   C) Russian band D) Mixed bond
6. An arch constructed with finely dressed stones, is known
   A) ashlar arch B) rubble arch
   C) gauged arch D) axed arch
7. A projecting piece usually provided to support a truss, is
   A) cornice B) coping
   C) frieze D) lintel



8. The maximum permissible deflection of a timber beam supporting a roof, is
   A) L/100 B) L/150 C) 200 cm D) L/360
9. A floor constructed with 3 mm marble chips, is known
   A) mosaic floor B) terrazo floor
   C) chips floor D) marble floor
10. In jack arch floor, the rise is kept
   A) 1/6th of the span
   B) 1/8th of the span
   C) 1/10th of the span
   D) 1/12th of the span
11. The MASSPROP shortcut will provide the following information.
   A) Mass B) Volume
   C) Bounding box D) All of the above



వై.వి. గోపాల కృష్ణమూర్తి

12. The crest level in a barrage is kept at a ________ level when compared with that of a weir
   A) low B) high C) moderate D) none
13. The minimum diameter of a manhole cover should be
   A) 0.5 m B) 0.75 m C) 1.0 m D) 1.25 m
14. Checks valves (reflux valves) in water distribution is used to
   A) control the flow of water through pipes
   B) protect pipe against negative pressure
   C) protect pumps against negative pressure
   D) prevent flow of water in reverse direction
15. In steel tables ISMB is a symbol used for
   A) Plates B) Beams
   C) Columns D) Footings
16. Size of rivet hole is kept ______ more them size of rivet
   A) 1 to 1.5 mm B) 1.5 to 2 mm
   C) 2 – 3 mm D) 3 – 4.5 mm
17. Which of the following lintels are called flitched lintels
   A) RCC lintels B) Stone lintels
   C) Timber lintels D) Steel lintels
18. DPC materials can be classified into ________ categories.
   A) 3 B) 4 C) 2 D) 5
19. For what span is the Queen Post roof truss suitable?
   A) 5 to 9 m B) 9 to 14 m
   C) 14 to 18 m D) none of the above
20. The usual height of doors in domestic building
   A) 3.0 m B) 2.50 m C) 2.75 m D) 2.10 m

**Answers:** 1-D; 2-C; 3-A; 4-C; 5-B; 6-A; 7-C; 8-D; 9-B; 10-D; 11-D; 12-A; 13-A; 14-D; 15-B; 16-B; 17-C; 18-A; 19-B; 20-D.